3వ ముద్రణ

# మనీపర్స్ 2

## శ్రమ లేని ఆదా..యం




చిట్స్, రియల్ ఎస్టేట్, పెన్షన్ స్కీం
బీమా, బ్యాంకింగ్, బంగారం
ఏది లాభం...? ఎంత నష్టం...?

వంగా రాజేంద్ర ప్రసాద్

మనీపర్స్ 2

# శ్రమలేని ఆదా..యం

(మూడవ ముద్రణ)

**వంగా రాజేంద్ర ప్రసాద్**

**శారద బుక్స్**

**వంగా ముత్యాల బంజర్**

**ఖమ్మం జిల్లా,**

**తెలంగాణ**

మనీపర్స్-2
శ్రమలేని ఆదా..యం
© వంగా రాజేంద్ర ప్రసాద్
9440000012 (మెసేజ్‌లకు మాత్రమే)
rajendra_vanga@yahoo.co.in

ప్రథమ ముద్రణ: డిసెంబర్ 2013.
మూడవ ముద్రణ: డిసెంబర్ 2014.

వెల: రూ. 250/-

ప్రతులకు:
ప్రచురణకర్త: 0870 2446479, 9494 60 6464,
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు
e-book: kinige.com

ముఖచిత్రం: రియాజ్
కంపోజింగ్ : వోడపెల్లి వినయ్ కుమార్, వంగా పద్మజ
ప్రచురణ : స్ఫూర్తి ప్రింటర్స్, లకడికాపూల్, హైదరాబాద్.

ప్రచురణ కర్త: వంగా పద్మజ
C/o శ్రీ వంగా సుబ్బారావు, Ex MLA
వంగా ముత్యాల బంజర్,
ఖమ్మం జిల్లా, తెలంగాణ
PIN- 507302

శ్రీకారం

# ఆదా తో శ్రమలేని ఆదాయం

ధనవంతుడికి, పేదవాడికి తేడా ఏంటి?

పేదవాడికి కష్టపడితేనే ఆదాయం.

ధనవంతుడికి శ్రమలేని ఆదాయం ఎక్కువ, శ్రమకు మించిన ఆదాయం ఎక్కువ.

మీరో ఇల్లు కట్టుకున్నారు. కొన్నేళ్ళ తర్వాత మీ ఇంటిపై అద్దె నెలకి 20,000/- రూపాయలొస్తున్నాయి - అది శ్రమలేని ఆదాయం.

బ్యాంకులో 30 లక్షల రూపాయలు మీరు డిపాజిట్ చేసుకున్నారు. దానిపై నెలకు 22500/- రూపాయలు వడ్డీ వస్తోంది - అది శ్రమలేని ఆదాయం.

కొంతమంది బంధుమిత్రులతో కలిసి మొదలుపెట్టిన వ్యాపారంలో మీరు పెట్టిన పెట్టుబడిపై వచ్చే లాభం - శ్రమలేని ఆదాయం.

బీమా పాలసీల ఏజంటుగా, మ్యూచువల్‌ఫండ్ ఏజెంట్‌గా పెట్టుబడి తదనంతర సంవత్సరాలలో వచ్చే కమీషన్ శ్రమ తక్కువయిన ఆదాయం.

రచయితలకు పుస్తకాలపై వచ్చే రాయల్టీ - శ్రమలేని ఆదాయం.

ముప్పయేళ్ళ క్రితం ఓ తాలూకా కేంద్రం అయిన గ్రామానికి కాస్త దూరంగా లక్ష రూపాయలతో మీరు వ్యవసాయ భూమి కొన్నారు. గ్రామం పట్టణంగా మారింది. రోడ్డు ప్రక్కనే ఉన్న మీ వ్యవసాయ భూమి విలువ 4 కోట్ల రూపాయలయింది అనుకోండి. - అది శ్రమలేని లాభం.

1979 నుండి 2014 వరకు ప్రతి సంవత్సరం పది వేల రూపాయలతో

మీరు బంగారం కొంటూ వస్తున్నారు. 36 సంవత్సరాలలో మీరు 3,60,000 రూపాయలు వెచ్చిస్తే - ప్రస్తుతం మీ వద్ద 1074.938 గ్రాముల బంగారం ఉండేది. 2014 అక్టోబర్ 31 వ తేదీన 1 గ్రాము బంగారం ధర 2660 రూపాయలు. ఆ ధరలో మీ వద్ద 28,59,335 రూపాయల విలువయిన బంగారం ఉండేది - అది శ్రమలేని సంపద వృద్ధి.

1979 నుండి 2014 వరకు ప్రతి మార్చి 31వ తేదీన పదివేల రూపాయలు చొప్పున మీరు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ షేర్లలో 3,60,000/- రూపాయలు పెట్టుబడి పెట్టారనుకోండి. 2014 అక్టోబర్ 31న సెన్సెక్స్ 27865.83 ఉన్నపుడు మీ షేర్లలో విలువ 1,50,19,805 రూపాయలయ్యేది- అది శ్రమలేని ధన లాభం.

ప్రతి మనిషికి జీవితంలో 2 పెద్ద రిస్క్‌లు ఉంటాయి.

ఒకటి - అకాల మరణం (ఎర్లీ డెత్).

రెండు - ఆలస్యమయిన మరణం (డిలేయ్‌డ్ డెత్)

ఎక్కువ కాలం జీవిస్తే (ఆలస్యమయిన మరణం) రిస్క్ ఎలా అవుతుంది? ఆధారం, ఆదరణ, ఆరోగ్యం లేని ముసలి వారిని అడగండి. చెప్తారు. మరణాన్ని తప్పించుకోలేం. కానీ రెండో రిస్క్‌ని, రిస్క్ కాకుండా ఎవరైనా ఖచ్చితంగా తప్పించుకోవచ్చు. దానికోసం కాస్త ఆర్థిక ప్రణాళిక అవసరం. ఆరోగ్య పరిరక్షణ అవసరం. ముఖ్యంగా మనలో మానసిక పరిణతి కావాలి.

అరవయి సంవత్సరాల వరకు సంపాదించిన వ్యక్తి మరో 20, 30 సంవత్సరాలు ప్రత్యక్ష సంపాదన లేకుండా బ్రతకాల్సి వస్తుంది. ఆ చివరి దశలో - గౌరవంగా, ఆరోగ్యంగా, ఇతరుల ప్రేమను పొందుతూ బ్రతకాలంటే - 20, 30 ఏళ్ళ పాటు శ్రమలేని ఆదాయం వచ్చేలా ఆర్థిక ఏర్పాట్లు చేసుకోవాలి.

మన దేశంలో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆస్తులు సంపాదించాలని చూస్తున్నారు. కానీ తమ అవసాన దశలో ఆసరా కోసం పెన్షన్ ఏర్పాటు చేసుకోవాలని ప్రత్యక్ష ప్రయత్నాలు చేయడం లేదు.

35 ఏళ్ళు పనిచేసి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగి ప్రతినెల పింఛన్ తీసుకుంటాడు. కానీ 70 ఏళ్ళు దాటిన తర్వాత ఆ పింఛన్ సరిపోదు. ధరల పెరుగుదలకు అనుగుణమైన నిష్పత్తిలో అతని పింఛన్ పెరగదు. ఈలోగా అనారోగ్య ఖర్చులు పెరుగుతూ ఉంటాయి. రిటైరయిన ప్రభుత్వ

ఉద్యోగి పరిస్థితే అలా ఉంటే - పింఛన్ సౌకర్యం లేని ఇతరుల పరిస్థితి - ముసలాళ్ళయ్యాక - ఇంకెంత ఘోరంగా ఉంటుందో?

ప్రతి ఒక్కరూ - సాధ్యమయినంత త్వరగా, వీలయినంత ఎక్కువగా శ్రమలేని ఆదాయాన్ని పొందే ఆర్థిక ప్రణాళికను ఏర్పాటు చేసుకోక తప్పదు.

**శ్రమలేని ఆదాయం రావాలంటే... ?**

1. ఆదాయం ఉండాలి.

2. ఆదాయంలో వ్యయం కాకుండా మిగిల్చినది (మిగిలినది కాదు) ఆదాగా మారాలి.

3. ఆదా చేసిన ఆదాయం - సంపదగా మారాలి.

4. ఆ సంపద - చూసుకుని మురిసిపోయేదిలా (ఉదాహరణకు - గ్రామంలో కట్టుకున్న ఆదాయం లేని భారీ బంగళా) కాకుండా, ప్రతినెలా ఆదాయాన్నిచ్చే సంపదగా మారాలి.

**శ్రమలేని ఆదాయం కోసం కావాల్సినవి :**

- ఆదాయాన్ని పెంచే మార్గాలు.
- వ్యయాన్ని తగ్గించే మార్గాలు
- మంచి 'ఆదా' మార్గాలు

సంపాదించడానికి ప్రతి ఒక్కరూ పోరాటం చేస్తూనే ఉన్నారు. భూమ్మీద లెక్కలేనన్ని ఆదాయ మార్గాలున్నాయి. కానీ మనలో చాలామంది - సంపాదించిన దానిని వృథా కాకుండా పొదుపు చేయడానికి, మంచి ఆదా మార్గమేదో తెలుసుకోవడానికి శోధించడం లేదు పూర్తిస్థాయిలో. అందుకే ఆదాయ మార్గాల గురించి కాకుండా, అనవసర వ్యయాల గురించి, అధిక లాభాలనిచ్చే ఆదా మార్గాల గురించి చర్చించా ఈ పుస్తకంలో.

మన ప్రాథమిక అవసరాలయిన 'ఇల్లు, పిల్లలు, బీమా, పెన్షన్ కోసం మీరేం చేస్తున్నారు...? ఏం చేయాలి...?' అనే అంశాలపై నేను రాసిన 'మనీపర్స్' పుస్తకానికి కొనసాగింపే - ఈ 'మనీపర్స్-2 శ్రమలేని ఆదా...యం'.

ఈ రెండో పుస్తకంలో వ్యక్తిగతంగా మనకి కావలసిన అంశాలతోపాటు మన చుట్టూ ఉన్న వ్యక్తులకు కావలసిన అంశాలను కూడా చర్చించాను. మనం ఆర్థికంగా బలంగా ఉండటంతోపాటు మన తోబుట్టువులు, బంధు -మిత్రులు,

మన పరిసరాలలో ఉండే సామాన్యులు కూడా ఆర్థికంగా బలంగా ఉన్నపుడే మనకి నిజమయిన తృప్తి లభిస్తుంది.

మనతోపాటు మన చుట్టు ప్రక్కల వారు కూడా ఆర్థికంగా బలంగా ఉండటం వల్ల మనకి ఏం ప్రయోజనం ? మన ఆపత్సమయాలలో మనల్ని వాళ్ళు ఆదుకునే అవకాశం ఉంది. మనకి సాయపడకపోయినా- వాళ్ళు బలంగా ఉంటే కనీసం, మనల్ని అప్పు అడగరు. ఇదికాక - మరో ప్రయోజనం కూడా ఉంది.

కోటి రూపాయల విలువ చేసే స్థలాన్ని ఓ పెద్దమనిషి అత్యవసరం కోసం అరవయి లక్షల రూపాయలకి అమ్ముతున్నాడని మీకు తెలిసింది. మీవద్ద 20 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయి. మీ అన్నదమ్ములు కూడా ధనవంతులయి వాళ్ళు మిగతా 40 లక్షల రూపాయలు సర్దగలిగితే - కోటి రూపాయల ఆస్తి మీ అందరికీ దక్కుతుంది. ఒకటి, ఒకటి అంకెలని ప్రక్క ప్రక్క నిలబెడితే పదకొండు అంకె అయినట్లు ధనవంతులు కలిస్తే ధనవృద్ధి మరింత సులువు అవుతుంది. అందుకే మన చుట్టూ ఉన్న వారు కూడా మనతోపాటు ఎదగడం - మనకీ లాభమే.

మన ఇంట్లో పని మనిషికి ఆరోగ్యం బాగోలేకపోతే - ఆ రోజు పనికి రాదు. ఆమెకి భయంకరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురయితే - వాటిని ఎదుర్కొనే శక్తి లేక - మన ఇంట్లో పనిచేసేటపుడు కనిపించిన విలువయిన వస్తువులను మాయం చేయాల్సి రావచ్చు. కాబట్టి మన ఇంట్లో పనిమనిషి క్షేమం కూడా మన క్షేమమే.

పై కారణాలన్నిటి వల్ల - మీ చేతిలో ఉన్న ఈ పుస్తకంలో మనకి సంబంధించిన ఆర్థిక విషయాలే కాకుండా మన చుట్టు ప్రక్కల వారి ఆర్థిక విషయాలు కూడా చర్చించా. మనకి సంబంధం లేకపోయినా - ఇతరుల ఇబ్బందులు పరిశీలిస్తే మనం నేర్చుకోవలసింది చాలా కనిపిస్తుంది. ఇందులో కొన్ని ప్రశ్నలు చదివితే - ఆర్థిక సమస్యలు ఎలా ఉత్పన్నమవుతాయో తెలుస్తుంది. వాటి నివారణ, నిరోధ మార్గాలూ మనకి బోధపడతాయి. ఆ ఇబ్బందులు మనకి రాకుండా మనం జాగ్రత్త పడతాం.

మనకి తెలిసిన ఆర్థిక పాఠాలు మన చుట్టు ప్రక్కల వారితో చర్చిస్తూ

ఉంటే - మనం ఎక్కువ నేర్చుకుంటాం. కాబట్టి మీ ఆర్థిక ప్రయోజనాల కోసం - మీ బంధుమిత్రుల ప్రయోజనాల కోసం - మీ చుట్టూ ఉన్న వారి ఉపయోగాల కోసం మనీపర్స్-2 శ్రమలేని ఆదాయం చదవండి.

శ్రామికుడు శరీర కష్టంతో రోజూ కూలి తీసుకొంటాడు.

ఉద్యోగి శరీరం, మెదడు ఉపయోగించి నెలకోసారి జీతం తీసుకుంటాడు.

తెలివైనవాడు - ఇతరుల అనుభవాలను పరిశీలించి, తన అనవసర వ్యయాలు తగ్గించి, మంచి పొదుపు, పెట్టుబడులతో శ్రమలేని ఆదాయాన్ని పొందుతాడు.

**డబ్బు పట్ల జాగ్రత్త కావాలి, ప్రేమకాదు.**

"జీవితాంతం కోటీశ్వరునిలా బ్రతకాలనుకుంటున్నారా ? సుఖంగా, ఆనందంగా బ్రతకాలనుకుంటున్నారా ? దేనికి మీ తొలి ప్రాధాన్యత?" అని అడిగితే, అందరూ... సుఖంగా, ఆనందంగా బ్రతకాలనే అంటారు. కానీ నూటికి తొంభై తొమ్మిది మందిమి ఈ సంగతి మర్చిపోతుంటాము - నాకు తెలిసిన గొప్ప డబ్బు పాఠం ఇదే.

ఆరోగ్యంగా ఉండి కూడు, గుడ్డ, గూడు, ప్రేమ, కాస్త వినోదం వంటి ప్రాథమిక అవసరాలు తీరాక డబ్బుతో పెద్ద పనేమీ ఉండదు. డబ్బు వెంట పరిగెత్తకుండా సుఖ సంతోషాలకు డబ్బు మంచి పనిముట్టు అని గుర్తిస్తే ఆనందం మనల్ని తప్పించుకుపోదు.

'డబ్బు కోసమే డబ్బు' ఈ పుస్తక లక్ష్యం కాదు. 'సుఖంగా, ఆనందంగా ఉండటానికి పనికొచ్చే డబ్బు' గురించి మాత్రమే ఈ పుస్తకంలో చర్చించా.

మంచి ఆదా...య మార్గమేదో తెలుసుకోడానికి కాస్త శ్రమిస్తే - శ్రమలేని ఆదాయం మనందరికీ లాభిస్తుంది. మనమూ సులువుగా శ్రీమంతులం అవుతాం.

ఇక చదవండి...

- వంగా రాజేంద్రప్రసాద్

# ఏది ఉత్తమ పెట్టుబడి ?

"మంచి పొదుపు పథకం ఏదో చెప్పండి?'' అని కొంతమంది సెల్‌ఫోన్ మెసేజ్‌లో, దారిలో ఎదురైనపుడు అడుగుతుంటారు. కొన్ని మాటల్లో క్లుప్తంగా సమాధానం చెప్పే ప్రశ్నా ఇది? పి.హెచ్.డి.కి రాయాల్సిన సమాధానాన్ని బిట్ పేపర్‌లో ప్రశ్నలా వేస్తే ఎలా? శోధించి, సాధించాల్సిన ప్రశ్న ఇది.

బ్యాంక్ డిపాజిట్, రియల్ఎస్టేట్, బంగారం, షేర్ మార్కెట్‌ల కంటే ఉత్తమమయిన పెట్టుబడి - పిల్లల చదువులపై పెట్టుబడి - అని 'మనీపర్స్' పుస్తకంలో రాశాను. కానీ దీనికంటే ఉత్తమమయిన పెట్టుబడి మన శక్తియుక్తులు, తెలివితేటలు పెరగడానికి 'మన'పై మనం పెట్టుకునే పెట్టుబడి.

ఎంత పెద్ద చెట్టయినా ఓ చిన్న విత్తనం నుండే మొదలవుతుంది. ఎన్ని లక్షల, కోట్ల లాభమయినా ఓ చిన్న ఆలోచననుండే ప్రారంభం అవుతుంది. కానీ లాభాలొచ్చే ఆలోచనలు 'మనకి' రావాలంటే ఏం చేయాలి? ఏ విజయానికయినా మూలం ఒక్క శాతం స్ఫూర్తిదాయకమైన ఆలోచన, 99 శాతం శ్రమ (1% ఇన్‌స్పిరేషన్ - 99% పెరిస్పిరేషన్) అని మీకు తెలిసే ఉంటుంది. "ఏడాదికి ఒక్క మంచి పెట్టుబడి ఆలోచన వచ్చినా సంతోషమే'' అంటాడు వారెన్ బఫెట్. మరి అలాంటి ఉత్తమమయిన, లాభదాయకమయిన ఆలోచనలు రావాలంటే ఏం చేయాలి ? తార్కికంగా ఆలోచిస్తూ మంచి సమాచారాన్ని సేకరించాలి. వివిధ ఆర్థిక విశ్లేషణలు తెలుసుకోవాలి. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, మనీ మేనేజ్‌మెంట్ పుస్తకాలతో పాటు మంచి సాహిత్యాన్ని కూడా చదవాలి. ఎందుకంటే - పర్సనాలిటీ డెవలప్‌మెంట్ (వ్యక్తిత్వ వికాసం) లేకుంటే - 'పర్సు'నాలిటీ డెవలప్‌మెంట్ (ఆర్థిక వికాసం) పూర్తి కాదు. మంచి సాహిత్యంతో మనోవికాసం లభించి మనకి మనం కొత్తగా పరిచయం అవుతాం.

మనలో చాలామంది కుటుంబంతో హెూటల్‌కెళ్ళి వేయి, రెండు వేలు ఖర్చు చేయడానికి వెనకాడరు. మర్యాదకి బంధువుల ఇంట్లో వేడుకల కోసం ప్రయాణాలకి వందలూ, వేలూ ఖర్చు లెక్క చేయరు. తీర్థయాత్రల్లో గుండు చేయించుకోడానికి డబ్బులు లెక్కపెట్టరు. కానీ మనచుట్టూ ఏమవుతోంది, ఏమికావాలి అని తెలుసుకోవడానికి పనికొచ్చే దినపత్రిక కొనడానికి

5/-రూపాలయులు  ఖర్చు పెట్టడానికి వెనకాడతారు. అనుభవజ్ఞుడైన వ్యక్తి తన జీవిత సారాన్నంతా రంగరించి రాసిన పుస్తకాన్ని కొనడానికి 2, 3 వందలు ఖర్చు చేయడానికి వెనకాడతారు. ఒకవేళ కొన్నా, దానిని చదవడానికి నాలుగయిదు గంటలు కేటాయిస్తే మనం మన జీవితంలో చాలా తప్పులు తప్పించుకోవచ్చు అని తెలిసినా... పాటించడానికి తీరిక దొరకలేదని అంటే ఎలా?

పిల్లల చదువుల కోసం వేలూ, లక్షలు ఖర్చు పెడుతున్నారు తల్లిదండ్రులు. కానీ తమ చదువుల కోసం ఏడాదికి ఎన్ని వందలు ఖర్చు పెడుతున్నారు తల్లిదండ్రులు? సంపాదన మొదలు కాగానే చదవడం, నేర్చుకోవడం మానేస్తారు చాలామంది. నిశ్చయంగా చెప్పగలను- మనోవికాస, మనీ విజ్ఞాన పుస్తకాలకోసం జీవితం మొత్తంలో ఒక్క పదివేల రూపాయలు ఖర్చు పెట్టండి-చాలు. మీ జీవితం మొత్తం మారిపోతుంది. ఆలోచనా దిశ మారితే జీవిత దశ మారుతుంది. పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాల కోసం మీరు ఖర్చుపెట్టినా, పెట్టకపోయినా మంచి పుస్తకాలు చదవడానికి కొద్ది డబ్బు, కొంత సమయం కేటాయించండి. అనుభవజ్ఞులని కలవడానికి, వాళ్ళ క్లాసులు వినడానికి సమయాన్ని వెచ్చించండి. అన్నీ  నాకే తెలుసు అనుకునేవాడు నిన్న ఎక్కడ ఉన్నాడో, రేపూ అక్కడే ఉంటాడు - ఎదగకుండా. నిరంతర విద్యార్జన వివేకవంతుల ఆర్జనా మార్గం. అదే జీవితానికి పనికొచ్చే ఉత్తమమయిన పెట్టుబడి. చూస్తున్నపుడు మాత్రమే ఆనందాన్నిచ్చే టీవీ ప్రోగ్రాములు, సినిమాలకు సమయాన్ని 'ఖర్చు' చేయడానికి బదులు- జీవితాంతం ఆనందాన్ని, సుఖాన్ని కల్పించే మార్గాలు చూపే టీవీ ప్రోగ్రాములకి, వీడియోలకి, పుస్తకాలకి సమయాన్ని పెట్టుబడి పెట్టండి.

అడవిలో చెట్లు కొట్టడానికి ఇద్దరి మధ్య పోటీ మొదలయిందట. మొదటి వ్యక్తి సమయాన్ని వృథా చేయకూడదని తనకిచ్చిన గొడ్డలితో చెట్లు నరకడం మొదలు పెట్టాడు. రెండోవ్యక్తి ఊళ్ళోకి వెళ్ళి గొడ్డలిని సానపట్టించి చెట్లు నరకడం మొదలు పెట్టాడు. రెండో వ్యక్తే విజేత అని చెప్పనవసరం లేదు కదా! విత్తనం ఎంత మంచిదయినా, నేల ఎంత సారవంతమయినది అయినా - నీరు పోసి, ఎరువేస్తేనే మొక్క ఆరోగ్యంగా పెరుగుతుంది. మీరెంత తెలివిగలవారయినా మీ జీవితానుభవాలనుండే పాఠాలు నేర్చుకోవాలనుకుంటే - నేర్చుకోడానికి ఓ

జీవితం చాలదు. ఇతరుల తప్పుల నుండి, అనుభవాల నుండి నేర్చుకోవాలి. మెదడుకి మేత కావాలి. అందించండి. ఓ ఐడియా జీవితాన్ని మార్చేస్తుంది. మంచి ఐడియాల కోసం మెదడుకి పదును పెట్టండి. అవసరమయితే వాటికోసం ఖరీదు చెల్లించండి. పర్సనల్ ఫైనాన్స్ వర్క్ షాపుల్లో పాల్గొని సలహాలు పొందడానికి 25 వేల రూపాయల ఫీజు చెల్లిస్తున్నవారు మనదేశంలో చాలా మంది ఉన్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సుకు కొద్దిరోజుల శిక్షణ కోసం 1,50,000/- రూపాయల ఫీజు చెల్లించినవారు నాకు తెలుసు. అది ఖర్చు కాదు- పెట్టుబడి.

ఏడాదికి లక్ష రూపాయల చొప్పున ఎండోమెంట్ బీమా పాలసీకి ప్రీమియం కడుతున్నామనుకోండి. మొదటి సంవత్సరం మన పాలసీ ప్రీమియం డబ్బుల నుండి 25,000 రూపాలయలు ఏజెంట్ కమీషన్‌గా వెళ్తుంది.ఆ తర్వాతి 20 సంవత్సరాలు ఏడాదికి 5,000 రూపాయల చొప్పున ఏజెంట్ కమీషన్ వెళ్తుంది. కొన్ని పాలసీలలో మొదటి మూడేళ్ళలో ఇంకొంచెం ఎక్కువ కమీషన్ వెళ్తుంది. మన పాలసీ నుండే ఏజెంట్ కమీషన్ వెళ్తుందని లెక్కల్లో ఎక్కడా కనబడదు. కానీ పాలసీ ప్రీమియం నుండే ఆ కమీషన్ ఖర్చయిపోతుంది. ఈ రకంగా 21 సంవత్సరాలలో మన పాలసీ ద్వారా 1,25,000 రూపాయలు ఏజెంట్ కమీషన్ వెళ్తుంది. కానీ ఆ పాలసీ మంచిదా? కాదా? అని చెప్పే నిపుణుడికి వేయి రూపాయల కన్సల్టేషన్ ఫీజు చెల్లించాలంటే మాత్రం మనసొప్పదు. కనీసం ఆర్థిక విశ్లేషణలు చెప్పే పుస్తకానికి 2, 3 వందలు ఖర్చుకు వెనకాడితే.. ? వెనుకనుండి ఏనుగులు పోయినా పర్వాలేదు. ముందునుండి దోమ కూడా పోనివ్వని పిసినారులు ఆనందంగా శ్రీమంతులు కావడం కష్టం.

మీ సుఖం కోసం, ఆనందం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం కావలసిన డబ్బు పాఠాలకు- మీ ఏకాంత ఘడియల్ని కొన్ని ఈ పుస్తకానికి కేటాయించండి.

స్నేహితులతో బార్‌కెళ్ళి 5 వేల రూపాయల బిల్లు కట్టిన వ్యక్తి బజారులో డజను అరటిపండ్లు రూ॥ 30/- చెప్పిన ముసలమ్మతో బేరం ఆడతాడు. ఏది అవసరం? మత్తులో టిప్పుని లెక్క చేయనివాడు ముసలమ్మ ఐదు రూపాయల లాభం ఎక్కువ తీసుకుంటే- ఆ వ్యక్తి దరిద్రుడయిపోడు కదా! అయినా బేరం ఆడితే... ఎలా ?

సౌకర్యంగా ఉండే ఇంటి ప్లాన్ గీసివ్వడానికి ఇంజనీరు ఐదువేల రూపాయల ఫీజు అడిగితే- డబ్బు దండగ అని వెనకడుగువేసేవాడు - జీవితాంతం మరింత సౌఖ్యాన్ని పొందే అవకాశాన్ని పోగొట్టుకోవచ్చు. ఇల్లు కట్టాక మార్పుల కోసం భారీగా ఖర్చు పెట్టాల్సి రావచ్చు.

"పేదవాళ్ళు డబ్బు ఆదా చేయడానికి సమయాన్ని ఖర్చు పెడతారు. ధనవంతులు సమయాన్ని ఆదా చేయడానికి డబ్బు ఖర్చు పెడతారు." అంటారు యండమూరి వీరేంద్రనాథ్. జీవితంలో కొన్ని రోజులు మీ చేతిలోని ఈ పుస్తకం చదవడానికి 'ఖర్చు' చేయండి. జీవితంలో విలువైన కాలం వృథా కాకుండా ఉండడానికి కొన్ని మార్గాలు కనిపిస్తాయి. త్వర త్వరగా చదవాల్సిన పుస్తకం కాదు ఇది. రోజుకు కొన్ని పేజీలే చదవండి.

**జీవితంలో చాలా పొరపాట్లు మన అజ్ఞానం వల్ల జరగవు.**
**తెలిసే చేస్తాం.**

నా మొదటి పుస్తకం "మనీపర్స్" చదివి బీమా చేసాం, ఇల్లు కట్టుకున్నాం అని చెప్పిన వారు ఎన్నో వేల మంది ఉన్నారు. చదవక ముందు కూడా బీమా బాధ్యత, ఇల్లు అవసరం అని వాళ్ళందరికీ తెలుసు. అయినా... ఆ అవసరాన్ని 'ఫీల్' కాకపోవడం వల్ల, ఆ పనులపై 'దృష్టి' పెట్టకపోవడం వల్ల , ఎలా చేయాలో తెలియక విస్మరించి ఉంటారు. చదివిన తర్వాత ఆ పనులు చేసేసారు. ఆర్థిక విషయాలలో మీరెంతో తెలివికలవారూ, తెలిసినవారూ అయినా... కొన్ని లెక్కలు చేస్తే కానీ ఆ పాలసీ మంచిదా? కాదా? తెలియదు. మరి కొన్ని తెలిసీ, విస్మరించే ముఖ్య విషయాలు పున:పరిశీలించుకోవలసిన అవసరం- మీకూ ఉంది, నాకూ ఉంది. అందుకే ఈ పుస్తకం రాస్తూ నన్ను నేను సరి చూసుకుని, సిరి చేసుకున్నాను. మీరూ శ్రీమంతులు కండి.

-వంగా రాజేంద్రప్రసాద్

# విషయసూచిక


1. ఆదాయం- 1,2,3,4,5,6,7.. అవసరాలు - 1,2,4,7,11,16,22... 21
2. పొదుపు- ఒక రైలు ప్రయాణం 24
3. వంద రూపాయలతో పదివేల కోట్ల రూపాయలు 25
4. త్వరగా రిటైర్‌మెంట్ స్టేజికి రావాలి. ఆ......లస్యంగా రిటైర్ కావాలి 26
5. బీమా కంపెనీలలో ఏ పించన్ పథకం మంచిది ? 28
6.రిటైర్మెంట్ ఇల్లు 32
7. మనీ - మనస్తత్వం 35
8. నేలను నమ్మినవాడు ఎన్నడూ చెడిపోడా? 40
9. రియల్ ఎస్టేట్ పెట్టుబడికి ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? 42
10. ఇల్లు ఎక్కడ కట్టాలి ? 46
11. అపార్ట్‌మెంట్ విలువ, ధరలను తెలుసుకోవడం ఎలా? 47
12 ఫ్లాట్ బిల్డర్‌తో సమస్యలు 49
13. అపార్ట్‌మెంట్ కొనాలా ? ఇల్లు కొనాలా ? 53
14. ముందు కారు కొనాలా.. ఇల్లు కొనాలా..? 55
15. గృహరుణం మంజూరు ఎలా? 57
16. కొనాలనుకున్న ఇల్లు - ఎప్పుడూ ఎండమావే 59
17.రూ. 50 లక్షల స్థిరాస్తి కొంటే 1% పన్ను మినహాయించి చెల్లించండి. 62
18. చెప్పండి - వినిపిస్తుంది మీకు 63
19. మా ఆయన డబ్బు పిచ్చి తగ్గేదెలా? 64
20. భార్య - విద్యార్థిగా మారి పాఠాలు చెప్పే టీచర్ 66
21.పోస్టాఫీసు ఆర్.డి., బ్యాంక్ ఆర్.డి.లలో ఏది మేలు? 68
22. సమయానుకూల పొదుపుకు ఫ్లెక్సి ఆర్.డి. 76
23. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ లాభమా, నష్టమా? 82
24. బ్యాంకు డిపాజిట్‌లపై వడ్డీ వ్యత్యాసం ఎందుకు? 87
25. చెక్కులు రిటన్ అయితే - ఖాతా క్లోజ్ 88
26.బ్యాంకు ఖాతా తెరవాలంటే ... 89
27.వేయి రూపాయలు = లక్ష రూపాయలు 90

28. ఏటిఎం - జాగ్రత్తలు 91
29.బ్యాంకు రికవరీ ఏజెంట్ల వేధింపులు 100
30. గిరిగిరి బ్యాంక్ 102
31. వడ్డీ లేని రుణాలు.... వద్దు బాబోయ్. వద్దు! 109
32 పోస్టాఫీసు ఎం.ఐ.ఎస్. 112
33 బ్యాంకు రుణం కావాలంటే ఏం చేయాలి..?. 113
34. నేను చాలా నమ్మకస్తుడిని, బ్యాంకు నమ్మడం లేదు. 114
35. చిట్‌ఫండ్స్ లాభమా? - నష్టమా? 115
36. డబ్బు చేతిలోకి రాకముందే ఖర్చు పెట్టాలి 124
37. ఏటీఎం జబ్బు వదిలేదెలా..? 127
38. ఒకే ఇంట్లో ఐదు సెల్‌ఫోన్లు అవసరమా..? 129
39. మా అబ్బాయి దుబారా తగ్గేదెలా? 132
40. బంగారానికీ... కల్తీ కావాలి 134
41. పొదుపు సొమ్మును ఏం చేయాలి..? 136
42. మా పిల్లలను కోటీశ్వరులను చెయ్యగలనా..? 137
43. ఇంత చిన్న వయసులో సంపాదించాలా..? 140
44. పేదల చదువుకి భారీ భారమెలా? 145
45. కంపెనీ పెట్టాలనే నా కోరిక తీరేదెలా ? 147
46. దీర్ఘకాలిక సమస్యకు స్వల్పకాలిక పరిష్కారమే ఉద్యోగం 149
47. పాన్ తో పన్ను ఆదా 150
48. టి.డి.ఎస్. ఉంటే రిటర్న్స్ సమర్పించాలా? 155
49. సంపద పన్ను 157
50. ఎప్పుడు... ఏ పథకం? 159
51. పరిమిత ఆదాయం, అపరిమిత అవసరాలు 161
52. రాజీవ్‌గాంధీ ఈక్విటీ స్కీం లాభదాయకమేనా? 163
53. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో పొదుపు ఎలా? 167
54. రెండు కొంటే ఒకటి ఉచితం 170
55. బంగారం ఎలా కొంటే మంచిది..? 171
56. బంగారం,వెండి...వ్యాపారం 174
57. బంగారం అమ్మలేను. అప్పు తీర్చలేను. ఎలా? 176
58. బాధపడే తీరిక లేకుంటే... బాధే ఉండదు 177
59. పాపం మగాడు (మగాళ్లకు మాత్రమే) 179

60. ఉద్యోగం  పోయింది...ఏం చేయాలి.. ? 181
61. విద్యుత్ ఆదా - విద్యావంతుల ఆదా 182
62. మొక్కకు - మొక్కుదాం 190
63. స్కీములు, స్కాములు 192
64. 24 శాతం వడ్డీ ఇస్తామంటే నమ్మవచ్చా..? 196
65. పదవీవిరమణ ప్రణాళిక 197
66. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌తో  విద్యారుణం కట్టాలా? 202
67.అప్పు తీర్చని కొడుకు; నేనేం చేయాలి? 203
68 ఇంటి రుణం 58 ఏళ్ల వయసులో  తీసుకోవచ్చా..? 204
69. వీలు చేసుకుందాం - విల్లు రాసుకుందాం 205
70. ఆర్థిక సలహాలపై ఆధారపడొచ్చా ...? 211
71. షేర్ సలహాలలో ఎవరిని నమ్మొచ్చు ? 213
72. సంపాదించడం ఎలా? 214
73. నాన్నలా సంపద సృష్టి ఎలా? 217
74. ఎవరి పేరు మీద బీమా పాలసీ తీసుకుంటే మంచిది? 219
75.  జీవిత బీమా - తక్కువ నేరం, ఎక్కువ హానికరం 221
76. ఎల్.ఐ.సి. ఎండోమెంట్ పాలసీలో రాబడి ఎంత? 226
77. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ప్రీమియం తక్కువ, బోనస్ ఎక్కువ 233
78. నమ్మకానికి అమ్మవంటిది ఎల్.ఐ.సి మాత్రమేనా!? 237
79. ఏజెంటు లేకుండా పాలసీ తీసుకోవచ్చా ? 240
80. ఏది మంచి పాలసీ ? 243
81. మంచి బీమా కంపెనీ ఏది? 245
82. ఫండ్‌తోపాటు బీమా ఇచ్చే యూలిప్, జీవన్ సరళ్ మంచిదేనా? 247
83. పాలసీ గడువు 60 ఏళ్ళు దాటేలా తీసుకోవాలా? 248
84. కారు చౌక బీమా ఇది 250
85. టర్మ్‌పాలసీ ఏజెంట్ కమీషన్ అడక్కండి 251
86. పాలసీ వదిలించుకునేదెలా? 253
87. లక్కీడిప్ బీమా పాలసీ తీసుకోవచ్చా? 257
88. రూ. 200లకు 4 లక్షల ప్రమాద బీమా 258
89. ఆరోగ్యమే మహాభాగ్యం 261
90. మనీలేని ఈ సామాన్యుడే ... మాన్యుడు 264
91. సంతృప్తే సంపద. 266
92. నేపథ్యం: అగ్గిపెట్టె - ఆర్థిక సలహా 270

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Money+Purse+2+Sramaleni+Aadayam+Edition+3**

* * *